సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేది: 20/05/2019**

**శివమ్ సహకారి బ్యాంక్ లి., ఇచ్చల్‌కరంజి, కొల్హాపూర్ జిల్లా, మహారాష్ట్రకు జారీచేసిన నిర్దేశాల పొడిగింపు**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మే 18, 2018 తేదీన జారీచేసిన ఆదేశాల ద్వారా, **శివమ్ సహకారి బ్యాంక్ లి., ఇచ్చల్‌కరంజి, కొల్హాపూర్ జిల్లా, మహారాష్ట్ర,** మే 19, 2018 పనివేళల ముగింపు సమయంనుండి నిర్దేశాల పరిధిలోనికి తేబడినది.

రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం,1949, సెక్షన్ 35 A, సబ్-సెక్షన్ (1) (సెక్షన్ 56 తో కలిపి) ద్వారా వారికి దఖలుపరచబడిన అధికారాలతో, పైన పేర్కొన్న నిర్దేశాలు మరొక మూడు నెలలపాటు, అనగా ఆగస్ట్ 19, 2019 వరకు కొనసాగవలెనని, మే 13, 2019 తేదీన ఆదేశాలు జారీచేసినదని ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయడమైనది.

కాల పరిమితి పొడిగిస్తూ జారీచేసిన ఆదేశాల ప్రతి, ప్రజల సమాచారంకొరకు, **శివమ్ సహకారి బ్యాంక్** ప్రాంగణంలో ప్రదర్శింపబడినది.

రిజర్వ్ బ్యాంక్, పైన తెలిపిన పొడిగింపు /లేదా మార్పు చేసినందువల్ల, బ్యాంకుయొక్క ఆర్థికస్థితిగురించి రిజర్వ్ బ్యాంక్ సంతృప్తిచెందినదని భావించరాదు.

**ఎన్. షన్ముగరామ్**
**అసిస్టెంట్ జనరల్ మానేజర్**

**పత్రికా ప్రకటన: 2018-2019/2718**